# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.20.08-2018.**

## <u>బైకును ఢీకొట్టిన కేసులో లారీ డ్రైవర్‌కు జైలు శిక్ష మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.284/2013, సెక్షన్ 304-ఎ, 338 ఐ.పి.సి** కేసులో నిందితుడైన కంకిపాడు, పునాది పాడుకు చెందిన విజ్జినేని శ్రీనివాసరావు(50)కు ది.20.08.2018న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితునికి సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.2,500/లు జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఉయ్యూరుకు చెందిన రెమల్లె మనోజ్(34), ది.17.10.2013వ తేది తనకు ఉన్నటువంటి మోటారు సైకిల్ ఎపి16బిఎక్స్370 నెంబరు గల బైకుపై తన స్నేహితుడు అయిన మహమద్ అబీబుల్లాతో విజయవాడలో కాలేజీ పనులను చూచుకుని తిరిగి విజయవాడ నుండి ఉయ్యూరు వెళ్ళుతుండగా దావులూరు అడ్డరోడ్డు దగ్గరకు వచ్చు సరికి ఉయ్యూరు నుండి విజయవాడ వస్తున్న ఎపి16టివి4216 నెంబరు గల లారీ ఆర్‌టిసి బస్సును ఓవర్‌టేక్ చేస్తు లారీని నడుపుతున్న పై నిందితుడు అతి వేగంగా అజాగ్రత్తగా లారీని నడిపి బైకును ఢీకొట్టగా బైకుపైన వెళ్ళుతున్న ఇద్దరు క్రింద పడిపోగా అబీబుల్లా ప్రమాద స్థలంలో మృతిచెందగా ఫిర్యాది గాయాలతో బయటపడటం జరిగింది అంతట చుట్టుప్రక్కప వారి సహాయంలో హెల్ప్ హాస్పటల్‌లో జాయిన్ చేయడం జరిగింది. జరిగిని ప్రమాదంపై రెమల్లె మనోజ్(34) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంకిపాడు పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ బి.గుణరాము గారు కేసు నమోదుచేసి దార్యప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన కంకిపాడు, పునాది పాడుకు చెందిన విజ్జినేని శ్రీనివాసరావు(50)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ కృష్ణ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, ఆరుగురు సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి పద్మ గారు, ఈ రోజు అనగా ది.20.08.2018న నిందితునికి సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.2,500/లు జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---